రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్న విద్యార్థి సంఘాల నాయకులు

నిరసన తెలిపితే అక్రమ కేసులా?

- విద్యార్థి సంఘాల నాయకులపై కేసులను ఎత్తివేయాలి
- విద్యార్థి సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో డిమాండ్

జనగామ, జూలై 30 (నమస్తే తెలంగాణ) : ప్రజా పాలనలో నిరసన తెలిపితే అక్రమ కేసులు పెడతారా? అంటూ విద్యార్థి సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల నాయకులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. న్యాయమైన డిమాండ్ కోసం నిరసన తెలిపితే పరిష్కారం చూపకుండా కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని మండిపడ్డారు. మంగళవారం జనగామలో ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దడిగే సందీప్ కుమార్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షుడు వంగ ప్రణీత్‌రెడ్డి, టీజీవీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టల సురేశ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ నిధులు కేటాయించడంపై ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల నాయకులు ప్రజాసామ్యంగా నిరసన తెలిపగా కాంగ్రెస్ నాయకుల ఒత్తిడితో ఎస్సై శ్వేత జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సందీప్, ధర్మభిక్షంపై అక్రమ కేసులు నమోదు చేశారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అంటూ కేసులు నమోదు చేస్తూ విద్యార్థులకు అన్యాయం చేస్తోందన్నారు. స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ.8వేల కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని, సంక్షేమ హాస్టళ్లలో సమస్యలు పేరుకుపోయాయని తెలిపారు. వెంటనే కేసులను ఎత్తివేయకుంటే పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం, టీజీవీపీ జిల్లా కార్యదర్శి తుంగా కౌశిక్, ఎస్ఎస్‌యూ నాయకుడు రాహుల్, అభిరామ్, బీఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పవన్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సుమ, జిల్లా సహాయ కార్యదర్శి లవకుమార్, ఆర్య, మురళి కృష్ణ, శ్రీనాథ్, రాజేశ్ పాల్గొనగా, ఏఐఎస్ఎఫ్ నాయకుడు యూనస్ మద్దతు తెలిపారు.

తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం ఇస్తున్న ముదిరాజ్ నాయకులు

ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

పాలకుర్తి/బచ్చన్నపేట, జూలై 30: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ముదిరాజులను బీసీ(డీ) నుంచి బీసీ(ఏ)లోకి మార్చాలని ముదిరాజ్ మహాసభ నియోజకవర్గ ఇన్‌చార్జి చిక్కుడు రాములు, మండల అధ్యక్షుడు మాచర్ల ఎల్లయ్య కోరారు. మంగళవారం తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ముదిరాజులకు 75శాతం సబ్సిడీతో రుణాలు మంజూరు చేయాలని కోరారు. బచ్చన్నపేటలో ముదిరాజ్ నాయకులు తహసీల్దార్ విశాలాక్షికి వినతిపత్రం అందించారు. చెరువులపై సర్వహక్కులు ముదిరాజ్‌లకే వర్తింపజేయాలని కోరారు. సంఘం మండల కార్యదర్శి మామిండ్ల లక్ష్మణ్, బాలబోయిన నరేశ్, కాశబోయిన సాయి, సొసైటీల అధ్యక్షులు కొమురయ్య, పిట్టల శ్రీనివాస్, కుమార్, నీరటి సోమయ్య, రవి, రాములు, సైదులు, సోమయ్య, ఉప్పలయ్య, గట్టయ్య, ఆగయ్య, వెంకన్న, రమేశ్, నాగరాజు, ఆంజనేయులు, కుమారస్వామి, శ్రీను, దస్తగిరి పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

జనగామ, జూలై 30 (నమస్తే తెలంగాణ) : ఆర్టీసీ జనగామ డిపో పరిధిలో ఈనెల 31న డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్నినిర్వహించనున్నట్లు డీఎం ఎస్.స్వాతి ఒక ప్రకటనలో తెలిపారు. డిపో పరిధిలోని బచ్చన్నపేట, దేవరుప్పుల, లింగాలఘన్‌పూర్, నర్మెట్ట, తరిగొప్పుల, రఘునాథపల్లి, మద్దూర్, పాలకుర్తి మండలాల్లోని ప్రజలు ఆర్టీసీ బస్సు సర్వీస్ సేవలకు సంబంధించి సమస్యలు, సూచనలు సలహాల కోసం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈనెల 31న బుధవారం సాయంత్రం 5గంటల నుంచి 6 వరకు 9959226050 ఫోన్ నంబర్‌లో సంప్రదించవచ్చన్నారు.

అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ వర్తింపు

- జిల్లాలో రెండు విడతల్లో రూ.330కోట్లు
- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్


రైతులకు చెక్కు అందజేసి మాట్లాడుతున్న కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్

జనగామ, జూలై 30 (నమస్తే తెలంగాణ) : జిల్లాలో రెండు విడతల్లో మొత్తం రూ.330కోట్ల రుణమాఫీ జరిగినట్లు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. మంగళవారం అసెంబ్లీ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెండో విడత రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని సమీకృత కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్, (రెవెన్యూ) రోహిత్‌సింగ్‌తో కలిసి కలెక్టర్ రెండోవిడత రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రుణమాఫీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని బ్యాంకు అధికారులకు సూచించారు. జూలై 18న మొదటి విడతలో జిల్లాలోని మూడు నియోజకవర్గాల పరిధి 12 మండలాలవారీగా 26,374 మంది రైతులకుగాను రూ.149.35కోట్లు, రెండో విడతలో 17,419 మంది రైతులకుగాను రూ.180 కోట్ల రుణమాఫీ అయినట్లు వివరించారు. రెండు విడతల్లో మొత్తం రూ.330కోట్ల రుణమాఫీ జరిగిందని తెలిపారు. రైతులకు రూ.180కోట్ల రుణమాఫీ చెక్కును అదనపు కలెక్టర్లతో కలిసి కలెక్టర్ అందజేశారు. డీఏఓ వినోద్‌కుమార్, ఆర్డీఓ కొమురయ్య, డీసీఓ రాజేందర్‌రెడ్డి, ఎల్డీఎం శ్రీధర్ పాల్గొన్నారు. కాగా, మున్సిపాలిటీ 3వార్డులోని బాలాజీనగర్ నాలాను అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్‌తో కలిసి కలెక్టర్ పారిశుధ్యాన్ని పరిశీలించారు. మురుగునీరు, వర్షపు నీరు ఎక్కడా ఆగకుండా దిగువకు ప్రవహించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ సుధా, ఏఈ మహిపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

బతుకమ్మకుంటను సుందరంగా తీర్చిదిద్దాలి

బతుకమ్మకుంటను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని, మున్సిపల్, నీటిపారుదలశాఖ అధికారులను కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ ఆదేశించారు. మంగళవారం స్థానిక బతుకమ్మ కుంటను అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్‌తో కలిసి ఆయన పరిశీలించారు. అనంతం మాట్లాడుతూ కుంటకు రోజూ ఉదయం, సాయంత్రం వచ్చే వాకర్స్‌కు ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. మున్సిపాలిటీ నిబంధనల మేరకు వ్యాపార సంస్థలు ద్వారా ప్రచార బోర్డ్స్‌కు చార్జి చేయాలని, లైటింగ్, డస్ట్ బిన్స్ ఏర్పాటుతోపాటు కొత్త ప్రచారబోర్డుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వనమహోత్సవంలో కుంటకట్ట పొడవున, ముందు విరివిగా మొక్కలు నాటేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. పిల్లలు ఆటల కోసం క్రికెట్‌కోర్టుతోపాటు ఇతర ఆటలకు సదుపాయాలు కల్పించాలని, కుంటను మున్సిపల్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తూ పరిశుభ్రంగా ఉంచాలని, బతుకమ్మకుంట వాకర్స్ కమిటీతో త్వరలో సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఏఈ మహిపాల్, వార్డు కౌన్సిలర్ వాంకుడోతు అనిత ఉన్నారు.

కిలోన్నర గంజాయి పట్టివేత

తరిగొప్పుల, జూలై 30: కిలోన్నర గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో వివరాలు డీసీపీ రాజ మహేంద్ర నాయక్ వెల్లడించారు. ఎస్సై ఎస్సై శ్వేత సిబ్బందితో కలిసి ఎన్యానాయక్ తండా వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా కరీంనగర్ వైపు నుంచి తరిగొప్పులకు బైక్‌పై వచ్చిన వ్యక్తి చూసి పారిపోయేందుకు యత్నించగా పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ఒంటిమమిడిపల్లి వీరలగడ్డకు చెందిన భూక్య రమేశ్(24)గా గుర్తించారు. కరీంనగర్ నుంచి తీసుకవచ్చి మండల కేంద్రానికి చెందిన మహ్మద్ జలీల్‌కి(26)కు అమ్ముతున్నట్లు తెలపడంతో అతడి వద్ద రూ.40వేల విలువైన 1.565 కిలోల గంజాయి స్వాధీనం తెలిపారు. రెండు బైక్‌లు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని, ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు వివరించారు. ఏసీపీ పార్థసారథి, సీఐ సాయిరమణ, ఎస్సైతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ రాజమహేంద్రనాయక్

నమిలిగొండ శివారులో చర్చి కూల్చివేత

చర్చిని జేసీబీతో కూల్చుతున్న అధికారులు

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 30 : మండలంలోని నమిలిగొండ శివారులో అనుమతులు లేకుండా ప్రభుత్వ భూమిలో నిర్మించారని ఫెయిత్ హోమ్ చర్చిని మంగళవారం రెవెన్యూ అధికారులు కూల్చేశారు. గ్రామ శివారులోని సర్వే నంబర్ 175లో ఉన్న ప్రభుత్వ భూమిలో అనుమతి లేకుండా సిమెంట్ ఇటుకలు, రేకులతో నిర్మించిన చర్చిని తహసీల్దార్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు కూల్చేశారు. కాగా, గ్రామ పంచాయతీ అనుమతితో 2010లో చర్చి నిర్మించుకొని ప్రతి ఆదివారం ప్రార్థనలు నిర్వహిస్తున్నామని, చర్చికి ఇంటి నంబర్, కరెంట్ కనెక్షన్ కూడా వచ్చిందని, చర్చి భూమికి పట్టా ఇప్పించాలని ఇటీవల ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కలెక్టర్‌తోపాటు తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించామని, తమకు న్యాయం చేయాలని కోరుతూ ఆర్డీవో డీఎస్ వెంకన్నకు పాస్టర్ పులిశ్యాంసుందర్ ఆధ్వర్యంలో పాస్టర్లు వినతిపత్రం ఇచ్చారు. కాగా, పట్టా భూమి కాకుండా ఇంటి నంబర్ గ్రామ పంచాయతీ అధికారులు ఎలా ఇచ్చారని ఆర్డీవో ప్రశ్నించారు. కలెక్టరేట్ గ్రీవెన్స్ సెల్ కార్యక్రమంలో దరఖాస్తు చేసుకుంటే కలెక్టర్ ఆదేశాలతో స్థలాన్ని కేటాయిస్తామని చెప్పారు.

బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి

కలెక్టరేట్ ముందు బైఠాయించిన బీజేపీ ఓబీసీ మోర్చా ప్రతినిధులు

జనగామ, జూలై 30 (నమస్తే తెలంగాణ): బీసీ డిక్లరేషన్ అమలు చేస్తామని మాయమాటలు చెప్పి బీసీలకు అన్యాయం చేస్తోందంటూ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బాల్నె శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్‌ను ముట్టడించారు. అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, బీసీ సబ్‌ప్లాన్‌కు తగిన నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఓబీసీ జిల్లా ఇన్‌చార్జి ముంగీ ధనుంజయ్, భువనగిరి పార్లమెంట్ కో కన్వీనర్ కొంతం శ్రీనివాస్, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దర్పల్లి సతీష్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు రామకోటి, జిల్లా కార్యదర్శి మర్క ఉపేందర్‌గౌడ్, అసెంబ్లీ కోకన్వీనర్ పిట్టల సత్యం, జిల్లా కార్యవర్గ సభ్యుడు బుర్ర తిరుపతిగౌడ్, జనగామ రూరల్ మండల అధ్యక్షుడు మహేష్, జనగామ టౌన్ అధ్యక్షుడు పవన్‌శర్మ పాల్గొన్నారు.

శాకంబరీగా రేణుక ఎల్లమ్మ

జనగామ, జూలై 30 (నమస్తే తెలంగాణ): జనగామ పట్టణం 3వ వార్డు బాలాజీనగర్ శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయంలో ఆషాఢమాసం పురస్కరించుకొని మంగళవారం అమ్మవారు శాకాంబరీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. వివిధ రకాల కూరగాయలు, పండ్లతో అమ్మవారిని అలంకరించారు. ప్రతినిధులు దూడల రమేశ్, లగిశెట్టి కృష్ణమూర్తి, మెరుగు సురేందర్. మెరుగు సుజాత, సరోజన, లగిశెట్టి పద్మ, దూడల శోభా, బొడ్డు లక్ష్మి, కల్పన, సంబోజు జ్యోతి, లోనే మంజుల, దోసపాటి శ్రీలక్ష్మి, విజయ, పిన్నింటి మంజుల పాల్గొన్నట్లు ఆలయ నిర్వాహక కమిటీ అధ్యక్షుడు దూడల రమేశ్ తెలిపారు.

శాకంబరీగా బాలాజీనాగర్ రేణుక ఎల్లమ్మ

నాయీబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడిగా అరిగెల శ్రీరాం

జనగామ, జూలై 30 (నమస్తే తెలంగాణ): నాయీబ్రాహ్మణ సంఘం జిల్లా కమిటీ ఎన్నిక మంగళవారం జిల్లా కేంద్రంలో సంఘం నాయకులు ప్రభాకర్, లక్ష్మినారాయణ, మురళి, వెంకటస్వామి ఆధ్వర్యంలో జరిగింది. 12 మండలాల విస్తృతస్థాయి సమావేశంలో తొమ్మిది మండలాల సమక్షంలో జరిగిన ఎన్నికల్లో జిల్లా నూతన అధ్యక్షుడిగా అరిగెల శ్రీరాం ఎన్నికయ్యారు.

హోటళ్లపై దాడి.. 12 గ్యాస్ సిలిండర్లు సీజ్

జనగామ, జూలై 30 (నమస్తే తెలంగాణ) : గృహ అవసరాలకు వినియోగించాల్సిన సిలిండర్లను హోటళ్లలో వాడుతుండడంతో మంగళవారం పౌరసరఫరాల శాఖ అధికారులు దాడులు చేసి 12 సిలిండర్లను సీజ్ చేసినట్లు జిల్లా పౌరసరఫరాల అధికారి ఎం.రోజారాణి తెలిపారు. వాటిని వీరభద్ర గ్యాస్ ఏజెన్సీకి అప్పగించినట్లు పేర్కొన్నారు. తనిఖీలో పౌరసరఫరాల శాఖ డీటీలు శ్రీనివాస్, దేవా పాల్గొన్నారు.

యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి

ఎల్ఈడీ లైట్లను అందిస్తున్న ఎస్సై రాజు

లింగాల ఘనపురం, జూలై 30: యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్సై చింత రాజు అన్నారు. మండల కేంద్రంలో యువకులు రాత్రి వేళ షటిల్ ఆడుకునేందుకు రూ.3వేల విలువైన ఎల్ఈడీ బల్బులను ఎస్సై అందించారు. ఎస్సై మాట్లాడుతూ తల్లిదండ్రులను ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. పీసీలు రాజేశ్, మల్లేశం, యువకులు నరేశ్, మహేందర్, ప్రవీణ్, జగన్, సిద్దు పాల్గొన్నారు.

108 బంగారు పద్మాలతో పూజలు

వేంకటేశ్వరస్వామికి పూజలు చేస్తున్న భక్తులు

చిల్పూరు, జూలై 30 : తిరుపతిలో జరిగినట్లుగా మండల కేంద్రంలోని బుగులు వేంకటేశ్వరస్వామికి మంగళవారం 108 బంగారు పద్మాలతో పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకుని మొక్కులు చెల్లించారు. ఆలయ ఈవో లక్ష్మీప్రసన్న, దేవస్థానం మాజీ డైరెక్టర్ సంగోజు మోహన్‌చారి–శంకరలక్ష్మి దంపతులు, ప్రధాన అర్చకుడు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, సిబ్బంది రమేశ్, వీరన్న, కృష్ణ, మహేశ్, రాజశేఖర్, విశాల్ పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

పాలకుర్తి రూరల్, జూలై 30: స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బృందావన్ గార్డెన్‌లో బీఆర్ఎస్ నుంచి నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఐక్యతతో పనిచేసి అన్ని స్థానాల్లో సర్పంచ్‌లను గెలిపించాలన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, హమ్యానాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, నల్ల శ్రీరాం, సురేశ్ నాయక్, ముద్దసాని సురేశ్, హనుమండ్ల తిరుపతిరెడ్డి, పెద్దగాని సోమన్న, ఎర్రబెల్లి రాఘవరావు, బైర్ భార్గవ్, జలగం కుమార్ పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లు, లారీ పట్టివేత

బచ్చన్నపేట/రఘునాథపల్లి, జూలై 30 : పలుచోట్ల ఇసుక ట్రాక్టర్లు, లారీలను పోలీసులు పట్టుకున్నారు. బచ్చన్నపేట మండలం పోచన్నపేట శివారు కాశీనగర్ సమీపంలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను తహసీల్దార్ విశాలాక్షి పట్టుకున్నారు. ఎస్సై సతీష్‌కు సమాచారం అందించారు. ఒక్కో ట్రాక్టర్‌కు రూ.3వేల జరిమానా విధించినట్లు చెప్పారు. రఘునాథపల్లి మండలం వెంకటాయపాలెం టోల్‌గేట్ వద్ద పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా ఏటూరునాగారం నుంచి ఇసుక తరలిస్తున్న ఇసుక లారీని పట్టుకున్నట్లు ఎస్సై దూదిమెట్ల నరేశ్‌యాదవ్ తెలిపారు. లారీ ఓనర్ రామిడి మహిపాల్‌రెడ్డి, డ్రైవర్ కట్రోత్ విజయ్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి, లారీని సీజ్ చేసినట్లు తెలిపారు.

మాదిగ జర్నలిస్టు ఫోరం జిల్లా కమిటీ

జనగామ, జూలై 30 (నమస్తే తెలంగాణ) : మాదిగ జర్నలిస్టు ఫోరం (ఎంజేఎఫ్) జనగామ జిల్లా నూతన కమిటీని మంగళవారం జిల్లా కేంద్రంలోని బతుకమ్మకుంట వైఎస్ఎస్ఆర్ భవన్‌లో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా బంధ రవీందర్(రఘునాథపల్లి), ప్రధాన కార్యదర్శి మాచర్ల ఆశిష్(జనగామ), ఉపాధ్యక్షులుగా ఎడవెల్లి సోమన్న(పాలకుర్తి), కన్నారపు శివశంకర్(జనగామ), తిప్పారపు భాస్కర్ (లింగాల ఘనపూర్), భైరపాక మహేష్(స్టేషన్‌ఘనపూర్), తాడిచెట్టు భాస్కర్ (బచ్చన్నపేట), పాలమాకుల జితేందర్ (లింగాల ఘనపూర్), కోశాధికారిగా భాషపాక ఎల్లేష్(దేవరుప్పుల) ఎన్నికయ్యారు.

స్లాబ్ పైనుంచి పడి మృతి

జఫర్‌గఢ్, జూలై 30 : మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన భవన నిర్మాణ కార్మికుడు తాటికాయల యాదగిరి ప్రమాదవశాత్తు స్లాబ్ పైనుంచి పడి మృతిచెందిన ఘటన మంగళవారం జరిగింది. యాదగిరి భవన నిర్మాణ పనులు చేస్తుండగా గోవా తడుకల నుంచి పడి మృతిచెందినట్లు స్థానికులు తెలిపారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి


డీఎంకు వినతిపత్రం ఇస్తున్న కాంగ్రెస్ నాయకులు

నర్మెట, జూలై 30: నర్మెట, తరిగొప్పుల మండలాల్లోని పలు గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని కాంగ్రెస్ నాయకులు జనగామ డిపో మేనేజర్‌కు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. నర్మెటకు అమ్మాపురం, వెల్దండ, కన్నెబోయినగూడెం, మచ్చుపహాడ్, గండిరామవరం, బొమ్మకూర్ నుంచి, తరిగొప్పులకు అంకుషాపురం, పోతారం, అబ్దుల్‌నాగారం, నర్సాపూర్ నుంచి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. పీసీసీ సభ్యుడు చెంచారపు బుచ్చిరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు గంగం నర్సింహ్మారెడ్డి, భూక్య జయరాంనాయక్, మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, పీఏసీఎస్ డైరెక్టర్ చంద్రమౌళి, ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి యాదయ్య పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌కు ఎంపిక

కొడకండ్ల, జూలై 30: రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌కు మొండ్రాయి జిల్లా ప్రజాపరిషత్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. అండర్16, 400 మీటర్ల విభాగంలో వి.శ్రావణి, అండర్14, 400 మీటర్లలో బి.మానస, అండర్14, 100మీటర్లలో టి.అనిల్ ఎంపికైనట్లు హెచ్ఎం అశోక్‌రెడ్డి, పీఈటీ సైదులు వివరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, No. 16121735P, Rank: Nk, Name: **AAKARAPU SHYAM,** Unit: 21 Engr Regt, S/o **AAKARAPU SATHYANARAYANA,** Residing at H.No. 3-97, Vill & PO: Ashoknagar, Taluk: Khanapur, Dist: Warangal, State: Telangana, PIN-506132 today camp at Leh Ladak, have changed my son name from **AAKARAPU SHREYANASH** to **AAKARAPU SHREYANSH** and will remain "so" in all further records.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 JANGAON
9182777565 MAHABUBABAD
9182777557

ప్రజలకు మరింత చేరువగా తపాలాశాఖ సేవలు

లింగాలఘనపురం/దేవరుప్పుల, జూలై 30: గ్రామీణ ప్రజలకు మరింత చేరువయ్యేందుకు తపాలా శాఖ పలు పథకాలను ప్రవేశపెట్టిందని అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టల్ (ఏఎస్‌పీ) మదన్‌మోహన్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. పోస్టాఫీస్‌లో రూ.200 చెల్లించి, ఆధార్ కార్డు సమర్పించి పొదుపు ఖాతాను తెరవచ్చని తెలిపారు. 18 నుంచి 65 ఏళ్లలోపు వారు రూ.550చెల్లిస్తే ఏడాదిపాటు రూ.10లక్షల ప్రమాదబీమా, అంగవైకల్యం జరిగినా ఆమేరకు వర్తిస్తుందని వివరించారు. మెయిల్ ఓర్సర్ మల్లారెడ్డి, భిక్షపతి, బీపీఎంలు నీలం సత్యనారాయణ, ఉపేందర్, గ్లోరీ, కళ్యాణి, రజక్, సర్వర్, మహేశ్వరి పాల్గొన్నారు. దేవరుప్పుల మండలం మాధపురంలో పోస్ట్‌మాస్టర్ కే యాదయ్య అధ్యక్షతన డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో జనగామ ఈస్ట్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ రవి మాట్లాడారు. ఇండియా పోస్ట్ పేమెంట్ సీనియర్ మేనేజర్ జైల్‌సింగ్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మదన్‌మోహన్

మోటార్లకు కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవాలి

పాలకుర్తి: కొండాపురం పెద్ద తండాలో పొలంబాటలో అధికారులు

పాలకుర్తి/బచ్చన్నపేట, జూలై 30: మోటార్లకు కెపాసిటర్లను ఏర్పాటు చేసుకోవాలని స్టేషన్ ఘన్‌పూర్ విద్యుత్‌శాఖ ఇంజినీర్ హుస్సేన్‌నాయక్ రైతులకు సూచించారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యలనుపరిష్కరించేందుకు విద్యుత్‌శాఖ అధికారులు మంగళవారం పాలకుర్తి మండలం కొండాపురం పెద్దతండాలో పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ట్రాన్స్‌ఫార్మర్ గద్దె ఎత్తు పెంచడం, కొత్త ఏబీ స్విచ్‌లు, దెబ్బతిన్న విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసే పనులను పరిశీలించినట్లు తెలిపారు. పాలకుర్తి ఏడీఈ ఆర్‌బీజీ తిలక్, ఏఈ రణదీర్, ఫోర్మెన్ విర్యానాయక్, రామాచారి, జేఎల్ఎం అనిల్, సతీష్ పాల్గొన్నారు. బచ్చన్నపేట మండలం బండనాగారంలో రైతు పొలంబాటలో ఎస్ఈ వేణుమాధవ్ డీఈ లక్ష్మినారాయణ, ఏడీఈ వేణుగోపాల్ కలిసి బండనాగారం, లక్ష్మాపూర్ గ్రామాల్లో రైతులతో కలిసి మాట్లాడారు. రైతులను విద్యుత్ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ సంస్థ ఆధునీకరణ కింద మూడు ఫీడర్లు కేశిరెడ్డిపల్లి, బసిరెడ్డిపల్లి, పోచన్నపేట ఫీడర్లలో రూ.5కోట్లతో మధ్య విద్యుత్తు స్తంభాలు, డ్యామేజ్ పోల్స్, అదనపు సర్వీసులు, లెంత్ సర్వీసులు సరిచేసినట్లు ఎస్ఈ తెలిపారు. ఏఈ రాజ్‌కుమార్, సబ్‌ఇంజినీర్ అజయ్‌కుమార్, లైన్ ఇన్‌స్పెక్టర్ ధీనయ్య, ఈవీఎన్ రెడ్డి, శివ, ఏఎల్ఎంలు పరుశరాం, జేఎల్ఎంలు ఆంజనేయులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌ను కలిసి కాంగ్రెస్ నాయకులు

తహసీల్దార్‌ను సన్మానిస్తున్న నాయకులు

తరిగొప్పుల, జూలై 30: ఇటీవల బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ నాగేశ్వరచారిని మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. చేర్యాల మార్కెట్ డైరెక్టర్ అర్జుల పోషిరెడ్డి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు పండుగ కనుకయ్